APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు

తెలుగు దినపత్రిక

శనివారం 04-01- 2025

సంపుటి : 16 | సంచిక : 59 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 3 | వెల : రూ. 4

epaper.expresstelugudaily.com

## తెలంగాణలో పెరిగిన చలి తీవ్రత.. ఆ రెండు జిల్లాలకు ఎల్లో అలర్ట్..



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

## అంగన్‌వాడీల్లోనూ గంట మోగించాలి

### అధికారులు చర్యలు తీసుకోవాలి : సీతక్క

### అంగన్‌వాడీల పనితీరుపై అధికారులతో సమీక్ష



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** పాఠశాల్లో మాదిరిగానే అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ ఉదయం 9 గంటలకు గంట మోగించాలని, అందుకు సంబంధించి జిల్లా వెల్ఫేర్ అధికారులు(డీడబ్ల్యూవోలు) చర్యలు తీసుకోవాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. అంగన్‌వాడీల పురోగతి, పనితీరుపై శుక్రవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకు సొంతభవనాల నిర్మాణం, తాగునీటి కనెక్షన్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం పనికిరాదని సూచించారు.

అంగన్‌వాడీల్లో పోషకాహారాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, నాసిరకం వస్తువులు వస్తే వెంటనే తిరిస్కరించి, పంపిణీదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు.. బడిబాట మాదిరిగానే అంగన్‌వాడీబాట పట్టాలని సూచించారు. కొన్ని జిల్లాలో మూతబడిన అంగన్‌వాడీలను తక్షణమే తెరిపించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మహిళాభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభ, టూ రిజం కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, వయోవృద్ధులు వికలాంగుల సాధికారత శాఖ జేడీ శైలజ, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

### 5 లోగా సీఆర్టీలకు జీతాలు..

రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల(సీఆర్టీలు)కు ప్రతి నెలా 5 లోగా జీతాలు విడుదల చేయనున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు. మహిళా టీచర్లకు 180 రోజులు ప్రసూతి సెలవులతోపాటు డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం సెక్రటేరియట్‌లో సీఆర్టీలతో చర్చలు జరిపారు.

### సంచార చేపల విక్రయ వాహనాల అందజేత

సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో ఆమె చిత్రపటానికి మంత్రి సీతక్క నివాళి అర్పించారు. అనంతరం 25 మంది లబ్ధిదారులకు సంచార చేపల విక్రయ వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సర్కారు అందజేస్తున్న వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రామీణ రోడ్ల నిర్మాణానికి రూ.1000 కోట్ల కేటాయింపు..!



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** రాష్ట్రంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనుంది. రాష్ట్రంలో గ్రామీణ రహదారుల నిర్మాణానికి రూ.1000 కోట్లను సీఎం రేవంత్ రెడ్డి కేటాయించారు. ఈ రహదారుల నిర్మాణానికి ఈ నెల నుంచి జూన్ వరకూ ప్రతి నెలలోనూ రూ.150 కోట్ల చొప్పున జూన్ నెలాఖరు నాటికి రూ.వెయ్యి కోట్లు విడుదల చేయాలని ఆర్థిక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖలపై సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ రహదారులపై సీఎం పలు వ్యాఖ్యలు చేశారు. గత కాలంలో ఎడ్ల బండ్లు, సైకిళ్లు, మోటార్ సైకిళ్ల రాకపోకలకు అనుగుణంగా సింగిల్ లైన్, డబుల్ లైన్ రోడ్ల వెడల్పును నిర్ణయించారన్నారు.ప్రస్తుతం మారుమూల పల్లెల్లోనూ కార్లు, ట్రాక్టర్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు తిరుగుతున్నందున వాటి రాకపోకలకు వీలుగా ఆయా రహదారుల కొలతలను పునఃనిర్వచించాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా వాహనాలు ఆటంకాలు లేకుండా సాగిపోయేందుకు వీలుగా రహదారులను నిర్మించాలన్నారు. రాష్ట్రంలో ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండాలన్నారు. బీటీ రోడ్డు లేని పంచాయతీ ఉండకూడదన్నారు. గ్రామాల నుంచి మండలాలకు సింగిల్ రోడ్లు, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్ రోడ్లు కచ్చితంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో గుంతలు పడిన రహదారులకు వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని అన్నారు.

పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ రహదారుల నిర్మాణ ప్రమాణాల్లో తేడాలు ఉన్నాయని ఇక ముందు అలా ఉండడానికి వీల్లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రెండు శాఖల పరిధిలోని ఒకే రకమైన నాణ్యతాప్రమాణాలతో నిర్మించాలని సూచించారు. వాహనదారులు తాము ప్రయాణించేది పీఆర్ రోడ్డా.. ఆర్ అండ్ బీ రోడ్డా అనే విషయాన్ని పట్టించుకోరని.. కేవలం ప్రయాణం ఎలా సాగుతుందనేది ప్రధానమన్నారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు సైతం రహదారులు నిర్మించాలన్నారు.

## సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయలేం

కేంద్ర ప్రభుత్వ రంగ పథకం సర్వశిక్షా అభియాన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేయలేమని సీఎం ఏ రేవంత్ రెడ్డి తెగేసి చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా వారిని రెగ్యులరైజ్ చేస్తే న్యాయస్థానాల్లో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శుక్రవారం సర్వశిక్షా అభియాన్ ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులతో ఆయన సమావేశం అయ్యారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. అవకాశం లేకున్నా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పట్టుబడితే సమస్య పెరుగుతుందే తప్ప పరిష్కారం కాదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలు చెబితే పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.



## గంటకు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తున్న వందే భారత్ స్లీపర్ రైలు..

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** భారతీయ రైల్వేశాఖ ప్రతిష్ఠాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తం గా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైలు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. తాజాగా రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో వందే భారత్ స్లీపర్ రైలుకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. ఈ వీడియోలో రైలు గంటలకు 180 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీసీలకు రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయని, నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన బీసీ మహాసభలో కవిత పాల్గొని ప్రసంగించారు.ఈ దేశ మొదటి ప్రధాని నెహ్రూ కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను తిరస్కరించారు. ఇది బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం కాదా..? మండల్ కమిషన్ మొరార్జీ దేశాయ్ నియమించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వాలు కాదు. మండల్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ పార్టీ తొక్కిపెట్టింది కానీ అమలు చేయలేదు. 1980లో మండల్ కమిషన్ నివేదిక ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదు..? మళ్లీ కాంగ్రెసేతర ప్రధాని వీపీ సింగ్ వచ్చినప్పుడే కమిషన్ నివేదికను అమలు చేసింది. బీసీల కోసం పని చేస్తున్న వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పార్టీ కూలగొట్టింది అని కవిత గుర్తు చేశారు.

నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో బీసీలకు అన్యాయం జరిగింది. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్ఛిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ అన్నారు. 2011 కులగణన చేసిన నివేదికను అప్పటి యూపీఏ ప్రభుత్వం బహిర్గతం చేయలేదు.

ఆ తర్వాత వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా నివేదిక బయటపెట్టలేదు. కులగణన చేయబోమని బీజేపీ స్పష్టం చేసింది. రెండు జాతీయ పార్టీలు బీసీలకు తీరని అన్యాయం చేశాయి. నేను చెప్పినవి తప్పయితే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత సవాల్ విసిరారు.కేవలం ప్రాంతీయ పార్టీలు మాత్రమే బీసీలకు న్యాయం చేశాయి. కేసీఆర్, ఎన్టీఆర్ వంటి ప్రాంతీయ పార్టీల నాయకులు మాత్రమే బీసీలకు న్యాయం చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీలకు జరిగిన లాభం ఏమిటో ఆలోచించాలి. సావిత్రీబాయి పూలే ఆడబిడ్డ కాదు%ొ% పులిబిడ్డ. మహిళా విద్యాకు ఎంతగానో కృషి చేశారు. ఎంతో మంది మహిళలకు చదువును నేర్పించారు సావిత్రీబాయి. ఎన్ని అవాంతరాలు ఎదురైనా సమాజ వికాసం కోసం పని చేశారు అని కవిత ప్రశంసించారు.

## ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులిచ్చింది. ఫార్ములా ఈ కార్ రేసులో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ నెల 6వ తేదీన విచారణకు రావాలని సూచించింది.

ఈ కేసులో కేటీఆర్‌తో పాటు అధికారులకు కూడా ఏసీబీ నోటీసులు జారీ చేసింది. అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డికి కూడా నోటీసులిచ్చింది. వీరిని ఏడో తేదీ విచారణకు రావాలని ఆదేశించింది. ఇప్పటికే ఫార్ములా ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు రిజర్వ్‌లో పెట్టిన సంగతి తెలిసిందే.

ఏసీబీ నమోదు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టగా.. కేటీఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తప్పుడు కేసు నమోదు చేసిందని ఆయనపై అవినీతిపరుడనే ముద్ర వేసి రాజకీయంగా, వ్యక్తిగతంగా అప్రతిష్టపాలు చేయాలనే ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే హైకోర్టును కోరారు. ప్రభుత్వాలు మారితే.. పాత పాలకులపై కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇలా అయితే ఇకపై ఎవరూ మంత్రిగా పని చేయలేరని పేర్కొన్నారు.

## పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

### టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్

**రవీంద్రభారతి, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సావిత్రీబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రవీంద్రభారతిలో సావిత్రీబాయి పూలే 194వ జయంత్యుత్సవాల కమిటీ చైర్మన్ మణిమంజరి అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతక్క, మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ పూలే విగ్రహాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సావిత్రీబాయి ఆశయాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.




# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ,హౌసింగ్,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు,ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి,జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,అదనపు కలెక్టర్ లు డా.పి.శ్రీజ,పి.శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం,పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా,నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని,ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.మున్నేరు నది ఎఫ్.ఎస్.టి.వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది,అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు.ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు,ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి,దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు,ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ,నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని,దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు,6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని,ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు,ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు,ఆర్.అండ్.బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్,అర్బన్,రూరల్ తహసీల్దార్లు రవి కుమార్,రాంప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పోతంగల్ లో గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి

**పోతంగల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పోతంగల్ మండల కేంద్రంలో ఎస్సీ,బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని తహశీల్దార్ కు శుక్రవారం పోతంగల్ గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బజరంగ్ హనుమాన్లు మాట్లాడుతూ..పోతంగల్ మండలంలో వెనుకబడి ఉన్న పేద విద్యార్థుల కోసం ఎస్సీ,బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పడ్డ పోతంగల్ మండలంలో విద్యా పరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బజరంగ్,నాగనాథ్, ఎర్రయ్య,శంకర్,హన్మాండ్లు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కేపల్లి ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

- మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జక్కేపల్లి ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ శ్రీ భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కృషితో మంజూరైన 15 లక్షల అంతర్గత సీసీ రోడ్లకు కూసుమంచి మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొరవి వెంకటరత్నం,గట్టుసింగారం మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, బాదావత్ రవి నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగలపాటి నాగేశ్వరరావు,గంట కృష్ణ,గంపల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉమ్మడి కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు కోటగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోచీరామ్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదట మహిళల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి మహిళలకు కూడా పురుషులతో సమాన హక్కులు కల్పించాలని ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. నాటి రోజుల్లోనే పురుషులతో సమానంగా బడికి వెళ్లి కష్టపడి చదువుకొని ఉపాధ్యాయురాలుగా పట్టా సాధించారని ఆమె జీవిత త్యాగాలను కొనియాడారు. సావిత్రిబాయి పూలే జయంతి అయిన జనవరి 3న అధికారికంగా జయంతి నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో తీసుకురావడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను, జెండా దినేష్, శ్రీకాంత్, నితిన్, గొంటి నవీన్,కిరణ్,ప్రవీణ్,భూమయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**సంగారెడ్డి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** జిల్లా కేంద్రంలోని మహిళ డిగ్రీ కళాశాలలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆధునిక భారత దేశంలో మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలు..పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళగా సంగా సంస్కర్తగా సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ భాయి,యూవజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణు గిరిజన విద్యార్థి సంగం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పూల్ సింగ్ నాయక్,ఉమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం పైన అధికారుల నిర్లక్ష్యం...!

- బిజెపి నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** గత నెల డిసెంబర్ 9 న ఇచ్చిన ఫిర్యాదు అధికారులు పట్టించుకోవడం లేదు.అసలు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల సమస్యలు పట్టించుకోవటం లేదు అని తెలుస్తుంది.ఈ విషయాన్ని గత నెలలో స్పష్టంగా,అధికారులు ప్రజావాణి కార్యక్రమం పట్ల, నిర్లక్ష్యం వహిస్తున్నారు అని చెప్పటం జరిగింది.ఐన అధికారులు తమ భాధ్యత వహించుటలో నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది.ప్రభుత్వ అధికారుల పైన ఎంతో ఆశతో,తమ సమస్యలు పరిష్కారం అవుతాయి అని ఫిర్యాదు చేసిన వారికీ అధికారుల వైఖరి తీవ్ర నిరాశ మిగులుతుంది. స్వయాన మంత్రి నియోజకవర్గం,అందులో క్యాంప్ కార్యాలయం ఉన్న మండలము లోనే పరిస్థితి ఇలా ఉంటే మిగిలిన ప్రాంతాలలో పరిస్థితి ఊహించుకోవచ్చు.మంత్రి పొంగులేటి ప్రజావాణి కార్యక్రమం అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.ఇప్పటికి ఐన అధికారులు స్పందించి,ప్రజావాణి కార్యక్రమం లో వచ్చిన ఫిర్యాదులు పరిష్కరిస్తారు అని భావిస్తున్నాం.

## మహిళా ఉపాధ్యాయురాలికి ఘనసన్మానం



**కోటగిరి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు హంగర్గ వినీలకు కొత్తపల్లి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమెను శాలువా పూలమాలతో సత్కరించిన గ్రామస్తులు మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, మాజీ వార్డ్ మెంబర్ పుప్పల రవి మాట్లాడుతూ..మహిళలు చదువుకోవడానికి కృషి చేసిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని అమే అడుగుజాడలో ప్రతి మహిళ నడుస్తూ ఆమె ఆశయాలను నెరవేర్చాలని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే పుట్టినరోజును మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవటం మహిళా జాతికి గర్వకారణం అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంతోష్,వినోద్, నాగరాజు,అంగన్వాడి కార్యకర్త పుప్పాల సావిత్రి,దళిత సంఘాల నాయకులు రేని సాయిలు,శంకర్, రాజు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## సుబ్లేడ్ లో ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు

**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సావిత్రిబాయి పూలే పుట్టినరోజును పురస్కరించుకొని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ లో అంబేద్కర్ సెంటర్లో మరియు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయనీలు విద్యార్థిని విద్యార్థులు సుబ్లేడ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కలిసి కేక్ కట్ చేసి ఘనంగా సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు వష పొంగు వీరన్న మాట్లాడుతూ.. భారతదేశ స్త్రీ విద్యాభివృద్ధికి ప్రధాన కారకురాలు మొట్టమొదటి పంతులమ్మ సామాజిక సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే దంపతులు అని వారి జీవితం మొత్తం స్త్రీ విద్య అభివృద్ధికి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలను పోగొట్టడానికి దేశ ప్రజలను చైతన్యపరిచి నిర్విరామ కృషితో సమాజ సేవ చేశారు.అలాంటి మహనీయులను నిత్యం తలుచుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ యువత పెడమార్గంలో నడవకుండా తమ జీవిత ఆశయానికై సమాజ అభివృద్ధికై పనిచేయాలని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలే పొంగు మలుసూరు మాట్లాడుతూ..మహిళలకు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అన్ని అవకాశాలు వచ్చాయంటే అందుకు సావిత్రిబాయి పూలే కారణమని అన్నారు ఆమె చూపిన విద్య బాటలో స్త్రీ జాతి అంతా ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి బాటలో నడవాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ,మరియు ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీలు సిహెచ్ రాణి విద్యార్థిని విద్యార్థులు సుబ్లేడ్ గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డి,బత్తుల వెంకటనారాయణ, పానుగంటి పరుశరాములు, పోలే పొంగు కన్నయ్య,గంధసిరి నారాయణ,కందసిరి నాగన్న, గంధసిరి శ్రీను,గంధసిరి ఈరన్న, పోలే పొంగు శ్రీకాంత్ ,సుబ్లేడ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పోలే పొంగు నాగరాజు మట్టి బాలరాజు పోలేపొంగు బాలరాజు వష పొంగు మల్లయ్య, పోలేపొంగు గోపిరాజు,పోలపొంగు ఉప్పమ్మ,గంధసిరి లక్ష్మమ్మ, గంధసిరి నిర్మల,పల్లి మమత, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.




## కాలువ చేసిన నష్టం..పంట నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలి





**రాయికల్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని భూపతిపూర్ గ్రామ కాలువ తూముల గుండా నీరు వెళ్లకుండా చెత్తా- చెదారం ఉండటంతో కాలువ గట్టు పై నుండి పెద్ద ఎత్తున నీరు రైతుల పంట పొలాల్లోకి ప్రవహించడం ద్వారా నాట్లు వేసినటువంటి తీపిరెడ్డి శేఖర్ పొలం,తీగల రాజేందర్, తీగల తిరుపతి,తీగల నారాయణ తో పాటు వీరి చుట్టూ ఉన్న రైతులు దాదాపుగా ఒక 20 నుండి 50 ఎకరాల పైగా పంట నష్టం జరిగింది. వరి నాట్లకు ముందు చదును చేసినటువంటి బురద మన్ను మొత్తం కొట్టుకుపోవడం వల్ల భూమి సారవంతం,ఉన్న పోషకాలు అన్ని కొట్టుకుపోయాయని,మళ్లీ తిరిగి నాట్లు వేసే సమయం, పరిస్థితి రెండు లేదని రైతులు ఆవేదన వ్యక్త పరిచారు.రైతుల న ష్టాన్ని అర్థం చేసుకుని ఎన్ని ఎకరాల పంట నష్టపోయారో అధికారులు గుర్తించి పంట నష్టపరిహారం ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.అప్పట్లో కాలువ నీరు అందరికి చేరే విధంగా లస్కర్లు నీటి విడుదల ముందే కాలువల పరిస్థితి పరిశీలించి తూముల గుండా ఏలాంటి ఆటంకం లేకుండా నీరు ప్రవహించేలా చర్యలు తీసుకునే వారనీ..ఇప్పుడు కాలువల పరిశీలన చేసే నాథుడే లేడని అందువల్లనే ఇప్పుడీ పరిస్థితి నెలకొన్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరితగతిన నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందిచాలని మండల అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్,డిఇఓ రేణుకాదేవి,జిల్లా అధికారులు,విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వల చేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను తట్టుకొని,తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. ఇందులో భాగంగానే జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే.. మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని కలెక్టర్ కొనియాడారు. మహిళలకు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించ గలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు.సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు.సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ చెన్నమ్మ, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి , ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సత్తార్,వివిధ శాఖల అధికారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కోలన్ హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సావిత్రి బాయి పూలే 194వ జయంతి సందర్భంగా తెలంగాణ బీసీ మహిళ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ శ్రీనివాస్ నగర్ లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్ని చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి..అనంతరం తాను మాట్లాడుతూ..భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త మరియు కవయిత్రి. మహారాష్ట్రలోతనజ్యోతి బా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.ఆమె భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్,ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డాఎం అవిజె జేమ్స్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మీర్జా సుల్తాన్ ఫలారుద్దీన్,దొర అరుణ్,హన్మంతు,అంబదాస్, గురుమూర్తి,లాల్ మొహమ్మెద్, సరిత,కుమారి, నాగమణి,ధనలక్ష్మి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో ప్రధాన స్థానం పొందిన నిహారిక



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సదాశివనగర్ మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక ప్రథమ స్థానం సాధించడంతో గాండ్ల లక్ష్మీ రాములు,రెండో కుమార్తె అయిన నిహారిక మండల స్థాయిలో ఉపన్యాస పోటీలో గెలుపొందడం భూంపల్లి గ్రామస్తులు నిహారిక ను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నారు.కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి ఉపన్యాస పోటీలో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక ప్రతమస్థనం సాధించడంతో కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు అభిందించడం జరిగింది.అలాగే జిల్లా స్థాయిలో జరిగే పోటీలో కూడా విజేత గ నిలవాలని కోరడం జరిగింది.ఈమె గాండ్ల లక్ష్మి రాములు రెండో కుమార్తె అయిన గాండ్ల నిహారిక మండల స్థాయి ఉపన్యాస పోటీల్లో భూంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి గాండ్ల నిహారిక మండల స్థాయిలో గెలవడంతో భూంపల్లి గ్రామస్తులు గాండ్ల నిహారికను మరియు వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసేఫ్,ఏఎంఓ వేణు శర్మ,ఎంఎన్ఓ దామోదర్ రెడ్డి,భూంపల్లి ఇంగ్లీష్ టీచర్ శ్రీనివాస్ యాదవ్,మరియు మండలంలోని వివిధ పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా జరుపుకునే మహిళ ఉపాధ్యాయ దినోత్సవం శుక్రవారం మండల పరిధిలోని ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్,అధ్యాపకులు సంజీవయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశానికి చేసిన సేవలు, పోరాటాలు గొప్పతనం గురించి విద్యార్థులకు వివరించారు. నేటి సమాజంలో ఉన్న సమస్యలపై పోరాడాలని మంచి మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు ,జనార్ధన్,అరుణ, శ్రీకాంత్,సంతోష్,దేవానంద్, దుర్గయ్య,రుక్మిణి రాధిక,క్రాంతి, జయ తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

### సావిత్రిబాయి జయంతిని ఘనంగా నిర్వహించిన సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాల

### సావిత్రిబాయికి ఘనంగా నివాళులర్పించిన పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి



**వికారాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే కు ఘనంగా 194వ జయంతి వేడుకలను సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.చదువుల తల్లి భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులర్పించారు.సామాజిక అసమానతలు,లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రిబాయి పూలే అనేక పోరాటాలు చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆమెను కొనియాడారు. సమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు.కాగా మహిళలు ఆడపిల్లల చదువుల కోసం చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి3 వారి సేవలు స్మరించుకుంటూ టీచర్స్ డే ను నిర్వహించుకుంటు న్నామన్నారు. ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పేద ప్రజల విద్యాభివృద్ధికి కృషి చేసిన ఉద్యమకారిణిగా స్త్రీ విముక్తి పోరాట నాయకురాలుగా,కులం పితృస్వామ్యం అనే శక్తులపై యుద్ధానికి పూనుకున్న సాహసిగా సావిత్రిబాయి ఒక స్వాతంత్ర అస్తిత్వాన్ని నిర్మించుకున్న వ్యక్తి సామాజిక విప్లాకారిణి సత్య సత్యాన్వేషి క్రాంతి జ్యోతి ఆధునిక విద్యాప్రదాయిని సంస్కరణల కెరటం,సమధర్మ వేగుచుక్క..స్త్రీలు అంటే అన్ని కులాల మహిళలు శూద్రులు అంటే ఉత్పత్తిలో పాల్గొనే కులాల వారిని అతిశూద్రులు అంటే కుల వ్యవస్థకు వెలుపల శూద్రుల కన్న కింది స్థానంలో ఉండే అస్పృశ్యులు అని అర్థం అన్నారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి కొన్ని విషయాలు వెల్లడించారు. పాఠశాలకు వెళ్లే దారి పొడుగునా సావిత్రిబాయికి ప్రతిరోజు వేధింపులు మొదలయ్యవని ఉషారాణి అన్నారు.వీధిలో నడిచి వెళ్తున్న ఆమె మీద జనం రాళ్లు బురద మట్టి విసిరే వారన్నారు. వ్యతిరేకులైన చాందస పురుషులు గుంపులుగా నిలబడి ఆమెను అసభ్య పదజాలంతో దూషించే వారన్నారు. ఎన్నో వారాలపాటు ఆమె ఈ వేధింపులకు తట్టుకొని ధైర్యంగా నిలబడింది.సావిత్రిబాయి అని తెలియజేశారు.బడికి వెళ్ళేటప్పుడు పాత చీర కట్టుకొని వెళ్లి దుమ్ము మురికి పడిన చీరను పాఠశాలలో మార్చుకొని మళ్లీ ఇంటికి వచ్చేటప్పుడు అదే పాత చీర ధరించి రావచ్చుని భర్త సలహా పాటించి బురదను మట్టిని భరించిందన్నారు. నా ధర్మాన్ని నేను నెరవేర్చుతున్నానన్న సావిత్రిబాయి అన్నారని ఉషారాణి వివరించారు. భగవంతుడు మిమ్మల్ని క్షమించి ఆశీర్వదిస్తాడని ఆమె దీవించిందని ఆమె అన్నారు. భర్తతోపాటు విద్యావ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి సావిత్రిబాయి వయసులో యవ్వనంలోని బాలిక అన్నారు.ఆ వయసులోనే ఆమె సాంప్రదాయవాదులను ఆదిపత్య వర్గాలను ధిక్కరించి స్త్రీలకు దళితులకు పాఠశాలలు నడిపిందన్నారు. ఆదిపత్య కులాల బెదిరింపులకు భయపడిన జ్యోతిరావు పూలే తండ్రి ఈ దంపతులను ఇంటి నుండి వెళ్లగొట్టే నాటికి సావిత్రిబాయి పూలేకు 18 ఏళ్లు ఉన్నాయన్నారు. జ్యోతిరావుకు 22 ఏళ్లు మాత్రమే ఉన్నాయి అన్నారు.సావిత్రిబాయి జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించిందన్నారు. అయితే ఈ క్రమంలో అనేక దాడులు అవమానాలు ఎదుర్కోవడమే గాక 1849లో పూలే సావిత్రిబాయి దంపతులు గృహ బహిష్కరానికి గురయ్యారన్నారు. స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ పేరున మహిళా సంఘాన్ని స్థాపించింది అన్నారు. 1853లో మానభంగ బాధితుల పిల్లల కోసం బాలహత్య ప్రతిబంధక గృహాన్ని స్థాపించిందని ఆమె అన్నారు. 1870లో భారతదేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పోలే దంపతులు చేసిన కృషి సాటి లేనిదని ఆమె అన్నారు. మహిళల కోసం ఎన్నో సేవలు చేసిన మహనీయురాలుగా నిలిచిందన్నారు. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులానికి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడిందన్నారు.చివరికి ఆ ప్లేగు వ్యాదే ఆమెకు సోకి మార్చి 10, 1897లో మరణించింది అన్నారు. క్రాంతి భారీగా ప్రజలందరూ పిలుచుకొనే సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధ్రువతారగా వెలుగొందుతూనే ఉంటుందని ఆమె అన్నారు. సావిత్రిబాయి జయంతిని నేడు భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుల ఎన్నికలా అభిప్రాయ సేకరణ సమావేశం



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** చౌడాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షుల ఎన్నికలా అభిప్రాయ సేకరణ సమావేశన్ని చౌడాపూర్ మండల అధ్యక్షులు బందయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులు చౌడాపూర్ మండల ఎన్నికల అధికారి జిల్లా ఉపాధ్యక్షులు వివాకానంద రెడ్డి,వికారాబాద్ జిల్లా అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అబ్జర్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్,అధ్యక్షుల ఎన్నికలా అభిప్రాయ సేకరణ సమావేశన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్, రామాంజనేయులు,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు వెంకటేశం,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మాసయ్య,మరికల్ మల్లేశం,కొత్తపల్లి రామచంద్రయ్య,



ఆంజనేయులు,అశోక్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు పాండు నాయక్,బాల్రాజ్, శివకుమార్, శంకర్,రాజు, బ్రహ్మం, సంతోష్, రాము,రమేష్,కృష్ణ,రవి, జయరాం, భాస్కర్, బాల్ సింగ్, సమావేశంలో నూతన బూత్ అధ్యక్షులు క్రియాశీలక, సభ్యులు, బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్, వక్తృత్వ పోటీలలో చేగొమ్మ విద్యార్థుల హవా



**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇంగ్లీష్ ఒలింపియాడ్ మరియు వక్తృత్వ పోటీలలో భాగంగా కూసుమంచి మండల స్థాయిలో స్థానిక కూసుమంచి ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ చేగొమ్మ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించారు.ఈ పోటీలలో ఒలింపియాడ్ ఇంగ్లీష్ భాష నైపుణ్య రాత పరీక్షలో మండల స్థాయిలో కె.స్నేహ ప్రథమ స్థానంలో బి.గోపి ద్వితీయ స్థానంలో నిలిచారు.వక్తృత్వ పోటీలలో చేగొమ్మ పాఠశాల విద్యార్థిని ఎం.అక్షర తృతీయ స్థానంలో నిలిచింది.మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులను, శిక్షణ నిచ్చిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బి.అమృను మండల విద్యాధికారి రాయల వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధాకృష్ణ,మరియు ఉపాధ్యాయులు అభినందించారు.



## మహిళల సంక్షేమమే లక్ష్యం

**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మహిళా భవన్ ను ప్రారంభించిన పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 26వ వార్డు శంభీపూర్ లోని ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా భవనంను ప్రారంభించిన పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా ఉపాధ్యాయ దినోత్సవ రోజున ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ సీఈఓ మంజుల, ఆర్.పిలు లక్ష్మి,రాణి, స్వరూప, ఆది లక్ష్మి, ఉమారాణి, మల్లీశ్వరి, గ్రామస్తులు పుష్పమ్మ, వరలక్ష్మి, స్రవంతి, లత, లావణ్య, దమయంతి, అనితా, జ్యోతి, మరియు మహిళామణులు,గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

### ఖేడ్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం






**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల మరియు కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. సావిత్రి బాయి పూలే ప్రతి మహిళకు విద్యను అందించాలనే లక్ష్యంతో పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ రాములు, సంజీవ నాయక్,వార్డెన్ ఇబ్రహీం, పాఠశాల కో-ఆర్డినేటర్ జకీర్, నాహెద ఉన్నిసా,అస్రా సుల్తాన, పద్మ, నవనీత,బుజమ్మ,భారతి, ఇష్రత్, నిశిత,పి.ఇ.టి అజీజ్, పి.డి సంతోష్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతి కై సావిత్రి బాయిపూలే కృషి

**అల్లాదుర్గం,స్నేహిత ఎక్స్ ప్రెస్:** భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి జ్యోతిరావు పూలే జయంతిని తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగ నిర్వహిస్తుంది. దీనిని పురస్కరించుకుని ప్రభుత్వ జూనియర్ కళాశాల అల్లాదుర్గంలో ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ తుకారాం మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని మహిళలకు విద్యా ప్రాధాన్యత ను గుర్తించింది ఆమెనే అని కొనియాడారు. స్వాతంత్ర్యానికి ముందే అనేక అవమానాలు భరించి,తన భర్త జ్యోతి రావు పూలే సహాయంతో అనేది ఉద్యమాలు నిర్వహించి సంఘ సంస్కర్తగా అనేక సేవలు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారి సి.నరసింహారెడ్డి,సావిత్రి పూలే జీవిత చరిత్ర ను విద్యార్థులకు ఆమె ఆదర్శాలను అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్యామ్ రావు,రవి కుమార్,రవీందర్,శివ కుమార్,గీత,నర్సింలు, ప్రవీణ్,శ్రీకాంత్,సిబ్బంది జ్ఞానేశ్వర్,అరుంధతీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## లబ్ధిదారు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేత

- చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని చౌడాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఏల్పటి అశోక్ కుమార్ అన్నారు సిఎం రిలీఫ్ ఫండ్ మరికల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు బండారు శ్రీశైలమమ్మ, కి 29,500 రూపాయల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ నీ చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ..అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగ పడుతుంది అని అన్నారు పరిగి నియోజక వర్గంలోనీ ప్రజలకు ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకువస్తే మన పరిగి ఎంఎల్ఏ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి అట్టి సమస్యలను పరిష్కరిస్తారని మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి,సత్య కుమార్,చారి,కిషన్ నాయక్,రాజు, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు








**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఖమ్మం రూరల్ పొన్నెకల్లులో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా నిర్వహించిన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయునా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనికి ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ..మహిళలు వంటింటికే పరిమితమైనటువంటి పరిస్థితి నుంచి అన్ని రంగాలలో భాగస్వామ్యం అవ్వడానికి సావిత్రిబాయి పూలే ప్రారంభించిన మహిళలకు విద్య అనే కార్యక్రమం సాధ్యమైంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిభాయ్ పూలే జన్మదినంని మహిళా ఉపాధ్యాయ దినోత్సవగా జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు.కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ..ఈ సమాజంలో ఎన్ని అవమానాలుఎదురైనా కాని మడమ తిప్పకుండ కేవలం నాలుగు సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు.ఇలా 1848 లోనే తన భర్త పూలే తో కలిసి విద్యా ఉద్యమం ప్రారంభించిన దేశంలో మ్నెదటి మహిళ ఉపాద్యాయురాలు మరియు ప్రదానోపాద్యాయురాలు ఈ ధీరవనితనే అన్నారు.ఆ స్ఫూర్తినే ప్రస్తుత మహాలలోకం అలవార్చుకోవాలని అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ మహిళలలో కుటుంబం పట్ల సమాజం పట్ల సరైన దృక్పథాన్ని అలవర్చుకొని తాము అభివృద్ధి చెందుతూ..తమ కుటుంబాన్ని అభివృద్ధి చెందేలా ప్రయత్నిస్తూ సమాజానికి దోహదపడటానికి జ్యోతిబాపూలే అందించిన మహిళలకు విద్య ద్వారానే సాధ్యమైంది. సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిబాపూలే వారు ఎంతో కష్టనష్టాలకు ఎదుర్కొని సమాజంలో మహిళలకు విద్య అందించాలని తపనతో వారు ప్రదర్శించిన ధైర్యసహాసాల వల్ల ఈరోజు ప్రతి మహిళ సగర్వంగా బ్రతకడానికి దోహదం చేసింది అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ.. మహిళలందరినీ విజ్ఞానవంతులను చేయడానికి సావిత్రిబాయి పూలే అవిశ్రాంతంగా పోరాడారు.వాటి ప్రతిఫలాలనే మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం దానికి ఉదాహరణగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీమతి శ్రీవిద్య, శ్రీమతి సాయి గీతికలను తెలుపవచ్చు అన్నారు.కళాశాల అభివృద్ధికి వారు చూపే తెగువ వారు ప్రదర్శించే ప్రతిభాపాటవాలు ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని తాము ఎదుగుతూ..తమ కుటుంబాన్ని కూడా అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయు రాలైనటువంటి సావిత్రిబాయి పూలే చూపించిన బాట ఆదర్శనీయమన్నారు. కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ.. ఒక మహిళ తల్లిగా ఎంతో జాగ్రత్తగా బాధ్యత నిర్వహిస్తుందో ఆ తల్లి ఉపాధ్యాయురాలు అయితే నవసమాజం నిర్మించవచ్చు అని దానికి నిదర్శనం సావిత్రిబాయ్ పూలె అని అన్నారు.కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి మాట్లాడుతూ.. మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి జ్ఞానాన్ని సంపాదించడం తోపాటు తమ కుటుంబ పరువు ప్రతిష్టలను మరింత పెంచే విధంగా వారి యొక్క విద్య దోహదం చేస్తుంది అన్నారు దీనికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే ప్రతి మహిళ రుణపడి ఉంటుంది అన్నారు. సిఎస్ ఈ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.శారద మాట్లాడుతూ..మహిళలకు తమ ఆత్మస్థైర్యాన్ని ఆర్థిక స్వావలంబనకు విద్య మూలం అని దానికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే సేవలు గర్వించదగినయి అన్నారు.కెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ..మహిళలు ఉన్నత ఉద్యోగాలతో పాటు ఉన్నతమైన ప్రతిభను ప్రదర్శించడానికి విద్య చాలా అవసరమని దాని కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే సేవలను ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఓడిలు కృష్ణ ప్రసాద్,శ్రీ కుమార్,హరి ప్రసాద్, చిరంజీవి,పద్మజ,కృష్ణవేణి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం...!

- ఎం వెంకటాయపాలెం, నుంచి గోళ్లపాడు వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన చేసిన
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:**ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్పు రావాలని మీ అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాము ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేశాం ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని ఆనాటి పెద్ద మనిషి 7లక్షల 19 వేల కోట్ల అప్పు చేశాడు చేసిన అప్పుకు ప్రతి నెల 6,500 కోట్లు అసలు,వడ్డీ కడుతున్నాం..ఎన్నికల ముందు చెప్పిన హామీలను కొన్నింటిని అమలు చేస్తున్నాం పేదవారికి చిరకాల కోరిక సొంత ఇల్లు..ప్రతి ఆడబిడ్డ కన్న కల మీ ఇంటి పెద్ద కొడుకుగా నెరవేర్చే బాధ్యత నాది అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతును రాజు చేస్తామని చెప్పారు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా 27 రోజుల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసాం రైతులకు సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇచ్చాము సంక్రాంతి పండుగ నుంచి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది వెంకటాయపాలెంలో రోడ్ల కోసం కోటి రూపాయలు కేటాయించాము ఎం వెంకటాయపాలెం,నుంచి గోళ్లపాడు వరకు బీటీ రోడ్డు శాంక్షన్ చేశాం నిబద్ధత,కట్టుబాటు,మాట ఇస్తే ఇందిరమ్మ ప్రభుత్వంలో వెనక్కి వెళ్ళేది లేదు ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటుంది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇనానమస్ గా చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.మొదటి విడతగా ఇందిరమ్మ ఇళ్ళు స్థలం ఉన్న వారికి ఇస్తున్నమ్ ఏ ఎన్నికలు వచ్చిన ఇందిరమ్మ రాజ్యం పేరు చెప్పిన వ్యక్తికి మంచి మెజారిటీ ఇవ్వండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు బెబి స్వర్ణ కుమారి,బెల్లం శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి



సావిత్రిబాయి పూలే



కాంగ్రెస్ పార్టీ సిరికొండ మండల అధ్యక్షుడు బాకారం రవి

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సావిత్రిబాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడం సంతోషకరమని సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి అన్నారు.మహిళ చైతన్య స్ఫూర్తి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది.మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతి (జనవరి 3)ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి అన్నారు.ఈ సందర్భంగా పూలే దంపతుల సేవలు త్యాగాలను గుర్తు చేసుకున్నారు.భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని రవి కొనియాడారు. మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించి అణచివేయబడిన వర్గాలకు న్యాయం అందించేందుకు తన జీవితాన్ని అర్పించారని రవి గుర్తు చేశారు.లింగ వివక్ష కుల అసమాన తలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సావిత్రిబాయి ఆశయాలను సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.

# ధీరత్వం మహిళాభ్యున్నతికి మాణిహారం సావిత్రిబాయి పూలే



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ధీరత్వం మహిళా అభ్యున్నతికి మణిహారం సావిత్రిబాయి పూలే, స్త్రీల విద్యాభివృద్ధికి సాధికారతకు కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,అట్టడుగు వర్గాల్లో విజ్ఞానాన్ని, చైతన్యం నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రీబాయి పూలే అని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య తెలిపారు. భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని, సామాజిక ఉద్యమకారిణి చైతన్య మూర్తి సావిత్రిబాయి పూలె 194వ జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.మొదటగా చైర్మన్ ఆర్. నర్సయ్య పాఠశాల మహిళా ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాలనలంకరించి నివాళులు అర్పించడమైనది.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ..సామాజిక అసమానతలను రూపుమాపుటకు,మహిళా సాధికారతకు,హక్కుల సాధనకు భర్త మహాత్మ జ్యోతిరావు పూలేతో కలిసి విశేష కృషి చేసిన క్రాంతిరేఖ సావిత్రిబాయి పూలే అని అన్నారు. ప్రభుత్వం సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయమన్నారు. మహనీయుల ఆశయాలు,లక్ష్యాలు నెరవేర్చడంలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొననైనది.

# ఇచ్చిన హామీల అమలుపై మంత్రివర్గం దృష్టి సారించాలి



- హామీల అమలును విస్మరిస్తే ప్రజాగ్రాహానికి గురికాక తప్పదు
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రామకృష్ణ

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఇచ్చిన హామీల అమలుపై మంత్రివర్గం దృష్టి సారించాలని, హామీల అమలును విస్మరిస్తే ప్రజాగ్రాహానికి గురికాక తప్పదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామకృష్ణ కోరారు.శుక్రవారం నాడు సిరికొండ మండలం గడ్కోల్ గ్రామం సిపిఐ ఎంఎల్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రామకృష్ణ మాట్లాడుతూ..రాష్ట్ర క్యాబినెట్ రేపు సమావేశం కానున్నందున మంత్రివర్గం హామీలను అమలు చేయడంపై ద్రుష్టి సరించాలని, ఇచ్చిన మాట నిలుపికోవాలని అయన కోరారు.రెండు పంటలు ముగిసిన కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడంలో మీన వేషాలు లెక్కిస్తుందన్నారు. రైతన్ననికి పెట్టుబడి సాయంగా ఇస్తున్న డబ్బులు లేక రైతులు అప్పుల పాలవుతున్నారని,కాబట్టి ప్రభుత్వం రైతు బరోస వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదింటి కల నెరవేరేస్తామని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది గాని ఎక్కడ అమలుకు పూనుకున్నది లేదన్నారు.సర్వే పేరుతో కాలయాపన చేస్తుంది అన్నారు. వ్యవసాయకులకు భృతి కింద 12వేలు సంవత్సరంకు వేస్తా అని ఇంకా అమలు చేయడం లేదు అన్నారు.చాలా కాలంగా రేషన్ కార్డులు లేక ప్రజలు ఇబ్బందులకు గురైతున్నారని వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలి అని ఆయన కోరారు.రేషన్ షాప్ ల ద్వారా సన్నబియ్యం అందిస్తాం అని ఇంకా ఇవ్వడం లేదు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతుభరోసా,ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకు 12వేల భృతి,రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలి అని ఆయన విజ్ఞప్తుల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు దామోదర్,మండల నాయకులు కిషోర్, అనిస్,కట్ట. రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో సావిత్రి బాయి ఫూలే జయంతి వేడుకలు



**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ లో శుక్రవారం నాడు,సావిత్రిబాయి ఫూలే జయంతిని మహిళ ఉపాద్యాయుల దినోత్సవంగా ప్రకటించినందుకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి,ఫూలే జయంతి వేడుకలు ఘనంగ జరుపుకున్నారు.అధ్యక్షుడు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ముత్యాల సాయిలు మాట్లాడుతూ..భారతదేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను 1948లో పునేలో బాలికల కోసం స్థాపించారు అప్పట్లో ఇది సంచలనాత్మక అని తెలిపారు.సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు బాల్య వివాహాలు మరియు సతి సహగమనం వంటి దురాచారాలను రూపుమపడనికి ఆమె అవిశ్రాంతంగా కృషి చేశారు.ఆమె చేసిన విద్య ద్వారా మహిళ లసాదికరితకు మరియు స్వాతంత్ర్యానికి విద్యకిలకమని విశ్వసించారు.సావిత్రిబాయి చేసిన మంచి పనులను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతి రోజును మహిళ ఉపాద్యాయుల దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో హర్షించదగినదని అన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గ మాల మాహనాడు ఉపాధ్యక్షులు ముత్యాల సాయిలు,జాయింట్ సెక్రటరీ మారుతి,కంగ్టి మండల అధ్యక్షులు కే.సాయిలు, ఉపాధ్యక్షులు సిద్రం, జైపాల్,శ్రీపతి,భూమయ్య, జగన్,పండరి,సాయిలు,మగలప్ప తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయ నేత దరువు అంజన్నకు నంది అవార్డు





**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ ఉద్యమంలో ప్రతి పల్లె పల్లె తిరిగి ఉద్యమానికి ఊతమిచ్చింది దరువు అంజన్న అని,1994లో మొదలైన అంజన్న ఉద్యమ ప్రస్థానం నేటికీ పీడిత తాడిత హక్కులకై కొనసాగుతూనే ఉందని, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి తెలంగాణను తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన అంజన్న,నేడు నిరుద్యోగ కళాకారులకు న్యాయం జరగాలని,వారికి ఉద్యోగాలు రావాలని వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న అంజన్న ను నంది అవార్డు ఇచ్చి సత్కరించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మోక్షిత సేవా సమితి ఫౌండర్ సంతోష్ తెలిపారు.కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో జరిగిన నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నేషనల్ నంది అవార్డు పురస్కారాలలో భాగంగా దరువు అంజన్నకు నంది అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ..దరువు అంజన్న పటిమను తెలంగాణ ఉద్యమంలో చూస్తూనే ఉన్నానని,తెలంగాణ తీసుకురావడంలో అంజన్న పాత్ర గణనీయమైనదని,మారుమూల ప్రాంతం సిద్దిపేట జిల్లా రాయపోల్ గ్రామంలో జన్మించిన అంజన్న ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగి ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు సంపూర్ణంగా విజయవంతం చేశాడని, నిస్వార్ధపరుడైన ఇంత గొప్ప ఉద్యమ నాయకుడిని సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు, అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రస్తావించిన విషయాలపై స్పందిస్తూ తప్పనిసరిగా నేను శాసనసభలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే విధంగా మాట్లాడతానని ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని అన్నారు.ప్రభుత్వం దగ్గర ఉన్న 720 మంది లిస్టులో అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా నేను ప్రతిపక్షంగా కోరుతానని అన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న త్యాగం గొప్పది

తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో దరువు అంజన్న నిస్వార్ధంగా ముందుండి ఉద్యమాన్ని నడిపించారని ఉస్మానియా ఉద్యమంలో ఎనలేని కృషి చేశారని తెలంగాణ రావడంలో కీలక భూమిక వహించారని అన్నారు.దరువు అంజన్నతో కలిసి నేను కొన్ని వందల ధూమ్ ధామ్ లో పాలుపంచుకున్నానని అంజన్న గానం చేసిన వీరులారా వందనం అనే పాట కండంతరాలు దాటిందని,వీరులారా వందనం ప్రతి ధూంధాంలో తప్పనిసరిగా పాడామని, మా ఉమ్మడి అదిలాబాదు జిల్లా నుండి అవార్డు పొందడం గర్వంగా ఉందని అన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు రావడం ఖాయం

గత పది సంవత్సరాలుగా నిరుద్యోగులుగా మేము చేస్తున్నటువంటి ఉద్యమం ఫలించే రోజులు దగ్గర పడ్డాయని, దానికి తార్కాణమే సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శాసనసభలో ఉద్యోగాల గురించి ప్రస్తావించడం,అదేవిధంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, శాసనమండలిలో అర్హులైన వారికి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చారు అని వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనుమోజ్ వెంకటేశ్ అన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నగరికంటి కిరణ్ మాట్లాడుతూ.. అనుమోజు వెంకటేష్ సారధ్యంలో గత పది సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి ఎన్నో ఉద్యమాలు చేపట్టామని,గత ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు పెట్టినా వాటిని లెక్కచేయకుండా ఉద్యమాలు నడిపామని, మా ఉద్యమాన్ని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉద్యోగాలు ఇస్తానని పేర్కొనడం ఆనందదాయకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజన్న, మందమర్రి నరేష్,శశి కుమార్ రెడ్డి, సత్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ది వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్







**జహీరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** శ్రీ సిద్ది వినాయకుడి 225వ జయంతి ఉత్సవాలు నాల్గవ రోజు మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని స్వామి వారికి హారతి,అభిషేకం చేసారు.ఆలయకమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్ ,శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు , ఎఎంసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ పిఎస్ఇస్సి చైర్మన్ సిద్ది లింగయ్య స్వామి,యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ , ఐన్టియుసి ప్రెసిడెంట్ రాజ్ కుమార్,న్యాల్కల్ యుత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జివన్ రెడ్డి,సంజీవ్ రెడ్డి,ప్రేమ్ రాథోడ్,వేణు గోపాల్ రెడ్డి,చంద్రప్ప మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.